# ప్రతికార్యకర్త కష్టపడితే టిడిపి విజయం తథ్యం

**- టీజీ భరత్ సమక్షంలో.. టిడిపిలో చేరికలు**

కర్నూలు | నంద్యాల
వార్త
21 ఏప్రిల్ , 2023 శుక్రవారం పేజీలు 4

### : తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ టీజీ భరత్



**కర్నూలు న్యూసిటి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** ప్రతిఒక్కరు, ప్రతికార్యకర్త కష్టపడి పనిచేస్తే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ టీజీ భరత్ అన్నారు. నగరంలో 1వ వార్డుకు చెందిన భాస్కర్ బృందం టీజి భరత్ సమక్షంలో మౌర్య ఇన్‌లో టిడిపిలో చేరారు. ఈసందర్భంగ టీజీ భరత్ వారికి కండువా కప్పిపార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం టీజీ భరత్ మాట్లాడుతూ అభివృద్ధి కావాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. ఇక కర్నూలులో తాము కేవలం ప్రజాసేవకోసమే రాజకీయాల్లో ఉన్నట్లు తెలిపారు. అభివృద్ధి ఏవరు చేస్తారో ప్రజలు అలోచించుకోవాలన్నారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలన్నారు. రోజు రోజుకు తెలుగుదేశం పార్టీ బలోపేతం అవుతుందన్నారు. కార్యక్రమంలో వార్డు ఇంచార్జీ రమీజ్,ప్రభాకర్, నరసింహులు, సతీష్,సాయి, భరత్, నవనీత్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మే 15 లోపల ఎంపీ ల్యాండ్స్ కింద చేపట్టిన పనులుపూర్తి చేయండి

**నంద్యాల, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** జిల్లాలో ఎంపీ ల్యాండ్స్ కింద 2019-20 నుంచి 2022-23 వరకు పనుల ప్రగతిని వచ్చే మే నెల 15వ తేదిలోపల పూర్తిచేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ అదేశించారు. గురువారం కలెక్టరు చాంబర్‌లో ఎంపీ ల్యాండ్స్ పనుల పురోగతికి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టరు మాటా ్లడుతూ రహదారులు, ప్రహారిగోడలు, తాగునీటి సరఫరా కోసం దాదాపు రూ.12 కోట్లతో చేపట్టిన 110 పనులు ఇప్పటి వరకు 52 పనులు పూర్తి అయ్యాయన్నారు. వివిధ నిర్మాణ దశలో 25 పనుల ప్రగతిపై అధికారుల నుంచి వివరాలు సేకరించారు. ప్రగతిలో ఉన్న పనులపై ప్రత్యేక దృష్టిసారించి వచ్చేనెల 15 లోగ అన్ని పనులు పూర్తిచేయాలని కలెక్టరు సంబంధిత అధికారులకు తెలిపారు. ఇంకా ప్రారంభించని పనులను వెంటనే ప్రారంభించి యుద్ద ప్రాతిపదికన పూర్తిచేసేందుకు ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. చేపట్టిన పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెచ్చేవిధంగా కృషిచేయాలని అదేశించారు. సమావేశంలో ముఖ్య ప్రణాళికా అధికారి గోపాలకృష్ణ, పంచాయితీరాజ్ ఎస్ఈ రాంమోహన్, ఆర్‌డబ్ల్యుఎస్ఈ మనోహార్ తదితరులు పాల్గొన్నారు.



# కటింగుల మాస్టర్ జగన్..!

- భాదలు పోవాలంటే బాబు రావాలి
- రాష్ట్ర రాజధాని ఏదో చెప్పండి జగన్.. నేను లక్ష రూపాయలు ఇస్తా..
- రాష్ట్ర రాజధాని ఏదో చెప్పుకోలేని దుస్థితిలో ఆంధ్ర
- మరో 10నెలల్లో అధికారంలోకి వస్తాం
- ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తాం
- టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

• వివరాలు 2లో





ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి కటింగుల మాస్టారు అని అలాగే ఆంధ్ర రాజధాని ఏదో చెప్పుకోలేని దుస్థితిలో ఆంధ్రప్రదేశ్ ఉందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. 76వ రోజు యువగళం పాదయాత్ర గురువారం ఆదోని నియోజకవర్గంలో పెద్దపెండేకల్ గ్రామం నుంచి ప్రారంభమైంది. ఆదోని నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మీనాక్షినాయుడు,మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ,టిడిపి నాయకులు,కార్యకర్తలు నారా లోకేష్‌కు ఘన స్వాగతం పలికారు.

ఆదోని రూరల్, ప్రభాతవార్త :



## శ్రీగిరిలో 25 నుండి ఉచిత సామూహిక సేవలు

**శ్రీశైలంప్రాజెక్టు,ఏప్రిల్20,ప్రభాతవార్త :** ధర్మప్రచారంలో భాగంగా ప్రతీ మాసంలో ఒకసారి దేవస్థానం తెల్లరెషన్‌కార్డు కలిగిన సామాన్య భక్తుల కోసం నెలలో ఒకరోజున ఉచిత సామూహిక సేవలను ప్రవేశపెట్టింది. ఆర్థికంగా వెనుకబడిన భక్తుల సౌకర్యార్థం ఈ సదుపాయం కలి ్పంచబడింది. కాగా ఈ నెల ఏప్రిల్ 25 వ తేది నుండి ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకోని సామూహిక అభిషేకాన్ని చంద్రవతి కల్యాణమండపంలో ఉదయం 9.30 గంలలకు నిర్వవహించడం జరుగుతుంది. ఈ సామూహికసేవలో పాల్గొనదలచిన భక్తులు శ్రీశైల దేవస్థానం ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకొవాల్సి ఉంటుంది. ఈ నెల 19వ తేది నుంచి భక్తులకు అందుబాటులో ఉంచడం జరిగింది. ప్రతి మాసంలో 250 టికెట్లు మాత్రమే అందుబాటులో ఉంటాయి. ఈ సేవలో పాల్గొనదలచిన వారు దంపతులు లేక ఒక్కరు, తెల్లరెషన్ కార్డు కలిగి ఉండాలి, భక్తులు తెల్లరేషన్ కార్డు స్కానింగ్ చేసి ఆఫ్‌లోడ్ చేయవలసి ఉంటుంది. అబిషేకానంతరం ప్రత్యేక క్యూలైన్ ద్వారా శ్రీస్వామివారి అలంకారం దర్శనం మరియు అమ్మవారి దర్శనంతో పాటు శ్రీవృద్ద మల్లికార్జునస్వామివారి స్పర్శదర్శనం కలి ్పంచబడుతుంది. సేవకర్తలకు 2 లడ్డుప్రసాదాలు, కుంకుమ, విభూతి ,కైలాసకంకణాలు, శ్రీశైలప్రభ, కాటన్ కుండువా, రవిక వ స్త్రం అందజేయబడుతాయి. దర్శనానంతరం దేవస్థానం అన్నపూర్ణభవనం నందు భోజన సదుపాయం కూడా కల్పించబడుతుంది. కాగా ఈ సేవలను శ్రీశైల టీవి ద్వారా కూడా వీక్షించవచ్చును.

## శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న కేంద్రమంత్రి

**శ్రీశైలంప్రాజెక్టు,ఏప్రిల్20,ప్రబాతవార్త :** శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జునస్వామివార్లను గురువారంనాడు యూనియన్ మినిష్టర్ ఫర్ సోషల్ జష్టిస్ ఏంపవర్‌మి మంత్రి వీరేంద్రకుమార్ దంపతులు మల్లన్న దర్శనార్థం శ్రీశైలంకు చేరుకున్నారు. ఆలయ దర్శనార్థం చేరుకున్న వారికి రాజగోపురం వద్ద ఆలయ ఏఈఓలు హరిదాసు, మొహన్‌లు, అర్చకస్వాములు సాదర స్వాగతం పలికారు. అనంతరం రత్నగర్బ గణపతిస్వామి వారిని దర్శించుకున్నారు. తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకుని పూజలు నిర్వహించుకున్నారు. తదుపరి అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో అర్చకస్వాములు, వేదపండింతులు వేదశీర్వాచనాలు వల్లించి తీర్థప్రసాదాలను అందజేసారు. తదుపరి ఆలయ ఏఈఓ హరిదాసు శేషవస్త్రలతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను అందజేసారు.





## నక్షత్ర తాబేళ్ళతో.. రహస్య వ్యాపారామా..!?

- పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో అరుదైన నక్షత్ర తాబేళ్లు
- స్కూల్‌లో ఉన్నప్పటికి అధికారులకు తెలియకపోవడం అంతర్యం

నంద్యాల, ఏప్రిల్ 20, ప్రభాతవార్త: నంద్యాల పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో అరుదైన నక్షత్ర తాబేళ్లు పట్టుబడటం పలు అనుమానాలకు తావిసో ్తంది. పట్టణంలో నక్షత్ర తాబేళ్లు పట్టుబడడంతో నంద్యాల్లో సంచలనం రేపింది. గత కొంత కాలంగా ఈ పాఠశాలలో తాబేళ్లు ఉన్నప్పటికి అధికారులకు ఏవరికి తెలియకపోవడం పలు అనుమానాలకు తావిసు ్తంది. పాఠశాల యాజమాన్యం నక్షత్ర తాబేళ్ళను ఎక్కడి నుంచి తీసుకువచ్చారు, ఏవరి వద్ద కొనుగోలు చేశారు అన్న విషయంపై అధికారులు గోప్యంగా ఉంచుతున్నారు. ప్రచార మాద్యమాల్లో నక్షత్రతాబేళ్ల సరఫరా చేసేముఠాను పట్టుకున్నట్లు ఎన్నో కథనాలు వెలువడ్డాయి. ఆ పాఠశాల లో నక్షత్ర తాబేళ్లు ఉన్నాయని తెలుసుకున్న అటవీశాఖ అధికారులు దాడి చేసి తాబేళ్ళను స్వాధీనం చేసుకున్నారు. ఈవిషయంపై అటవీ శాఖ అధికారులు కేసు నమోదుచేసు కొని దరా ్యప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలు

**కర్నూలు న్యూసిటి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు పార్లమెంటు జిల్లా టిడిపి అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు అధ్వర్యంలో కర్నూలు, కోడుమూరు ఇంచార్జీలు టిజి భరత్, అకేపోగు ప్రభాకర్‌లతో కలిసి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈసందర ్భంగా టిడిపి పార్టీ వ్యవస్థాపకులు కీ.శే.నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బారీ కేక్‌ను కట్‌చేసి ఒకరినొకరు తినిపించుకున్నారు. ఈసందర్భంగా సోమిశెట్టి, అకేపోగు, టిజి భరత్‌లు మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాల ఆనందంగా ఉందన్నారు. జిల్లా పార్టీలోనే కాక, మండల, నియోజకవర్గాల్లో కూడ చంద్రబాబు జన్మదినం పండుగలా జరుపుకోవాలని ఆ భగవంతుడు వారిని అశీర్వదించాలని ఈరాష్ట్రాన్ని తిరిగా గాడిలో పెట్టె నైతిక శక్తిని ప్రసాదించాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో పార్టీ కార్పొరేటర్లు ఎస్ స్వామిరెడ్డి, ఎస్ అబ్బాస్, కె పరమేష్, నాయకులు గున్నా



మార్క్, కె.నాగేంద్రకుమార్, సోమిశెట్టి నవీన్, పి రవికుమార్, కె తిరుపాల్ బాబు, నంది మధు, కె మహేష్‌గౌడ్, శివరాజప్ప, యల్లప్ప, సి చంద్రశేఖర్, ఎవైఎస్ బాబురాజ్, కె చంద్రకాంత్, నాగరాజు యాదవ్, పెరపోగు రాజు, పి చిన్నమారెప్ప, అఖీల్, షేక్షావలి, పాల్‌రాజ్,సంజీవలక్ష్మీ, మారుతీ శర్మ, చంద్రకళాబాయి, విజయలక్ష్మీ, రాజ్యలక్ష్మీ, గిడ్డయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నారా చంద్రబాబు నాయుడి జన్మదిన వేడుకలు



**బనగానపల్లెరూరల్, ఏప్రిల్20, ప్రభాతవార్త:** టీడీపీ జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు 73వ జన్మదిన వేడుకలను బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సోద రుడు బీసీ రామనాథరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు టీడీపీ కార్యాలయం నందు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు బీసీ రామనాథరెడ్డి, పట్టణ టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్‌కట్ చేసి నారా చంద్రబాబు నాయుడికి జన్మదిన శుభా కాంక్షలు తెలిపి మిఠాయిలు పంచుకు న్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, పట్టణ ఉపసర్పంచ్ బురాహను ద్దీన్, పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి, బనగానపల్లె నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు రాయలసీమ సలాం, బొబ్బల మద్దిలేట రెడ్డి, వార్డు మెంబర్లు టిప్‌టాప్ కలాం, వెల్‌కం ఫోటో స్టూడియో అల్తాఫ్, మిట్టపల్లె సుబ్బారెడ్డి, కాపులపల్లె తులసిరెడ్డి, టీడీపీ పట్టణ అధ్యక్షులు దూదేకుల ఖాసీంబాబు, అధిక సంఖ్యలో టీడీపీ నాయకులు, కార్య కర్తలు, బీసీ అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

**నంద్యాల, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు నంద్యాలలో ఘనంగా నిర్వహించారు. నంద్యాల మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జి భూమా బ్రహ్మానందరెడ్డి స్వగృహంలో గురువారం తెదేపా నాయకులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా భూమా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రానికి చంద్రబాబునాయుడు లాంటి వ్యక్తి ముఖ్యమంత్రి కావడం చారిత్రాత్మక అవసరమని అందుకు నిదర్శనం చంద్రబాబు ఎక్కడికి వెళ్లినా ప్రజలు నీరాజనం పడుతున్నారని అన్నారు. తూర్పున సూర్యుడు ఉదయించడం ఎంత నిజమో.. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు సీఎం కావడం అంతే నిజమని చెప్పారు. అవినీతి, అక్రమాలు, అన్యాయాల్లో వైసీపీ ప్రభుత్వం మొదటి స్థానంలో ఉందని జగన్ ప్రభుత్వానికి కౌంట్‌డౌన్ ప్రారంభమైందని అన్నారు. తెలుగు ప్రజల జీవితాలను మార్చాలని నిరంతరం తపన పడే వ్యక్తి చంద్రబాబు అన్నారు. సంక్షేమ పథకాలు అంటూ పావలా ఇచ్చి రూపాయి దోచుకుంటున్న ఈ వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడాల్సిన సమయం వచ్చిందన్నారు. రాబోయే ఎన్నికల్లో తెదేపా విజయమే ధ్యేయంగా ప్రతి ఒక్కరు కృషి చేసి చంద్రబాబునాయుడుకు బహుమతి అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు మహబూబు వలి, నాగార్జున, జైనాబీ, శ్రీదేవితో పాటు తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అంబేద్కర్ అశయాలను సాధిద్దాం..!

**- ఏపీ ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్**





**బండిఆత్మకూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** అంబేద్కర్ ఆశయాలను సాధించేందుకు ప్రతిఒక్కరు కృషిచేయాలని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ అన్నారు. మండల కేంద్రంలోని ఏ కోడూరు గ్రామంలో విగ్రహ కమిటీ చైర్మన్ మన్నె కుమార్‌బాబు అధ్వర్యంలో గురువారం నూతనంగా ఏర్పాటు చేసిన రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డా.బాబా సాహేబ్ విగ్రహాన్ని ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్, ఎమ్మెల్యే శిలా ్ప చక్రపాణిరెడ్డి, ఎంపీ పోచాబ్రహ్మానందరెడ్డిలు అవిష్కరించారు. ఈసందర్భంగా ఎస్సీ కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ సమాజంలో అంటరాని తనం నుండి మానవ సమాజాన్ని సమైక్యం చేయడంలో కీలకపాత్ర పోషించారన్నారు. న్యాయవాదిగా, ఆర్థికశాస్త్రవేత్తగా రాజకీయనేతగా సంస్కర్తగా విభిన్నపాత్రలు పోషించిన మహానాయకుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డిలు మాట్లాడుతూ బాల్యం నుంచి వివక్షను ఎదుర్కొంటూ భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన రాజ్యాంగాన్ని రూపొందించిన డా.బాబా సాహేబ్‌అంబేద్కర్ విగ్రహాన్ని అవిష్కరించడం తమ అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. బడుగు బలహీనవర్గాలకు ఎల్లప్పుడు అండగా ఉంటామని తెలిపారు.

**-బాధితురాలికి ఆర్థికసాయం అందజేత:** ఏ కోడూరు గ్రామానికి చెందిన వెంకటయ్య గెలివి అయిల్‌లో పనిచేస్తు ప్రమాదశాత్తు తన కాళ్లు, చేతులు కోల్పోయిన వెంకటయ్యను తన భార్య వసంత సమావేశం దగ్గరకు తీసుకువచ్చి ఎమ్మెల్యేకు తన పరిస్థితిని తెలపగా స్పందించిన ఎమ్మెల్యే రూ.20 వేలు ఆర్థికసాయం అందించారు. ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్ బాధితురాలి వసంతకు సోషల్ వేల్ఫేర్ డిపార్టుమెంట్‌లో ఒక ఉద్యోగం ఇప్పిస్తామని హామి ఇచా ్చరు. ఈ శ్రీశైలం నియోజకవర్గ సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్‌రెడ్డి, సర్పంచ్ జ్ఞానభరణం, మండల అధ్యక్షులు దేరెడ్డి సంజీవరెడ్డి, ఆర్డీఓ దాసు, జడ్పీటిసి రామతులశమ్మ, డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డి, ట్రెజరర్ పేరుమాళ్ళ నాగరాజు, పబ్బతి శ్రీకాంత్, దాయది సురేష్, ఎంపిడిఓ వాసుదేవ గుప్తా, తహాశీలా ్దర్ ఉమా రాణి, సిఐ రవీంద్ర, ఎస్ఐ బాబు, ఆర్ఐ సుప్రియ, జిల్లా ఎస్సీ సంఘం నాయకులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఏపీ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పీ

**నంద్యాల క్రైం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా పర్యటనలో ఏ కోడూరు నందు బాబా సాహేబ్ డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణలో భాగంగా నంద్యాల జిల్లాకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్‌ను నంద్యాల పట్టణంలో బొమ్మలసత్రంలో గల ఆర్‌అండ్‌బి అతిథిగృహాం నందు జేసి టి నిశాంతి, జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి, ఆర్డీఓ శ్రీనివాసులు, డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డి, జిల్లా సాంఘీక సంక్షేమశాఖ అధికారి చింతామణి, నంద్యాల తహాశీల్దార్ బయికాటి శ్రీనివాసులు పుష్పగుచ్ఛంతో మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. 3వ పట్టణ సిఐ నరసింహులు ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ సభ్యులు బయికాటి ప్రహ్లాద్, సోమవారపు మహేశ్వరమ్మ, గిరిజన ప్రజాసమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు రాజు నాయక్, శ్రీను, నాగేంద్ర, మాలమహానాడు దత్తు, సామేల్ తదితరులున్నారు.



# కటింగుల మాస్టర్ జగన్..!

(మొదటి పేజీ తరువాయి ) : అరెకల్ మాజీ సర్పంచ్ రామకృష్ణ గ్రామంలో నారా లోకేష్‌కు గజమాలతో మంగళారతులతో స్వాగతం పలికారు. గ్రామస్తులు నారా లోకేష్‌కు పూలవర్షం కురిపిస్తూ మంగళారతులతో స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యార్థులు ఆదోనిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డిఎస్‌సి పూర్తి చేసిన వారికి డిఎస్‌సి పోస్టులు భర్తీ, వలసలను అరికట్టి ఉపాధి కల్పించాలని కోరారు. ఉమ్మడి రాయలసీమ కర్నూలుకు మేము అధికారంలోకి వస్తే అనేక పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి కల్పిస్తామని అలాగే ప్రభుత్వ డిగ్రీ కళాశాల కూడా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులు బాగా చదువుకుని ఎదగకుండ ఫీజు రీయింబర్స్‌మెంట్స్‌ను ఈ కటింగుల మాస్టర్ విద్యార్థులకు వేయకుండ విద్యార్థులను నిరక్ష్యరాశులుగా చేస్తూ సంక్షేమ పథకాలకు బానిసలుగా ఉండే విధంగా చేస్తున్నారని ఈ ముఖ్యమంత్రికి విద్యార్థులు బాగా చదువుకుని అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యం లేదన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో రాజధాని ఏదో చెప్పుకోలేని దుస్థితిలో మన రాష్ట్రం ఉందని ఏపి రాజధాని ఏదో జగన్ చెబితే నేను రూ.లక్ష ఇస్తానని సవాల్ విసిరారు. రాష్ట్ర ప్రజలు పాలిచ్చే ఆవును వదులుకుని తన్నే గేదెను తెచ్చుకున్నారని రాష్ట్రంలో భాదలు పోవాలంటే బాబు ముఖ్యమంత్రి అయితేనే భాదలు పోతాయని మరో 10నెలల్లో మేం అధికారంలోకి వస్తాం ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తామని అన్నారు. నాగలాపురం బస్టాండ్ దగ్గర నాగలాపురం గ్రామ నాయకులు మాజీ సర్పంచ్ లింగన్న, వెంకటేష్, నరసప్ప, సుధాకర్, మొలగవల్లి ఉరుకుంద, వడ్డే మహదేవ్, రామలింగ, భీమా, గ్రామస్తులు పూలవర్షంతో మంగళారతులతో ఘనస్వాగతం పలికారు. అలాగే పెద్దకడుబూరు క్రాస్ దగ్గర కపటి మాజీ సర్పంచ్ మాధవ, టిడిపి నాయకులు జీవన బాలస్వామి, శివకుమార్, బెళగల్ మహదేవ, శివవర్మ, తుకారాం, జగదీష్, గ్రామ నాయకులు పూలవర్షంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి అఖీల ప్రియ, టిడిపి సీనియర్ నాయకుడు ఉమాపతి నాయుడు, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్లు భాస్కర్‌రెడ్డి, దేవేంద్రప్ప, నాయకులు సాదీరవూఫ్, రామచంద్ర, గోపాల్, టిడిపి యువ నాయకులు మారుతి, చంద్ర, సిద్ధార్థ, మండల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా సీమ లెజెండ్ 23వ వర్ధంతి వేడుకలు



కోవెలకుంట్ల, ఏప్రిల్ 20, ప్రభాతవార్త : నాడు సీమలో బిజ్జం పత్యనారాయణరెడ్డి (సత్యంరెడ్డి)ని సీమ లెజండ్ అనే వారు అలాంటి లెజండ్ 23వ వర్ధంతి వేడుకలు పట్టణంలోని వైసిపి కార్యాయలంలో ఘనంగా నిర్వహించారు. కోవెలకుంట్ల వైసిపి కార్యాలయంలో పాణ్యం మాజీ యంయల్‌ఎ బిజ్జం పార్థసారథిరెడ్డి తండ్రి బిజ్జం సత్యంరెడ్డి వర్ధంతి వేడుకలు మారంరెడ్డి బాస్కరరెడ్డి అద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నాటి నాయకుల్లో సత్యంరెడ్డి అంటే ఒక క్రేజీ ఉంటేడి. నాటి ఇందిరా గాంధీ ఏర్పాట్లు చేసిన మర్జెన్సీలో కూడా హుందా వ్యవహించారనే వాదన ఉంది. సొంతంగా ఈయనకు ఎవరితోనూ శత్రుత్వం లేదు కాని అయ్యా అంటు అయన చెంతకు చేరితే చేరిన వాడికి బారతములోని అర్జునుడు గయునికి అభయము ఇచ్చినట్లు హామీ ఇచ్చిన వాడి పగను తన మీద వేసుకునేవాడనే మంచి పేరుంది. ఇలాంటి వ్యక్తి పలుమార్లు తెలుగు దేశం పార్టి తరుపున పోటీ చేసిన విజయం సాదించలేక పోయచాడు అయితే అయన అశను నేటిక్రేజీ నాయకుడుఅయన పెద్దకుమారుడు పార్థుడు 1999లో నిలబబెట్టారు. మారంరెడ్డి బాస్కరరెడ్డి చెప్పారు. అ సమయంలో సత్యంరెడ్డి అనందమునకు అవదులు లేవని బాస్కరరెడ్డి కొనియాడారు. అలాంటి వ్యక్తి 2000సంవత్సములో ప్రత్యర్తుల చేతి అశువులుబాశారు. మంచి తనకు ఇతరుల కక్షలను తన కక్షలుగా మీద వేసుకుని బ్రతికి ఉన్నంత కాలం పోరాటము చేసిన వ్యకిగా చరిత్రో నిలిచిన వ్యక్తి సత్యంరెడ్డి అందుకే అయనను సీమ లెజండ్ అంటున్నారు. ఈకార్యక్రమంలో కాశీపురము తిరుపాలు, శివవరము వెంకటేశ్వరరెడ్డి గోనవరము. రామసుబ్బారెడ్డి దోరాశి రాంమోహన్ రెడ్డి, కమలపురి జగన్‌రెడ్డి, మదుసూదనరెడ్డి శేషఫణి, కంపమల్ల రవి, దోరాశి వెంకటే శ్వర్లు నాట్ల. వేంకటేశ్వరరెడ్డి మరళీ, గుర్రప్ప, కంపమల్ల శ్రీనివాసులు పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో అమావాస్య పూజలు

కౌతాళం, ఏప్రిల్20, ప్రభాతవార్త ; మండలంలోని ఉరుకుంద ఈరన్నస్వామి వారి ఆలయంలో గురువారం అమావాస్య కావడంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే స్వామివారికి జలాభిషేకం, కుంకుమార్చన, మహామంగళహారతి, పంచామృతాభిషేకం తదితర విశేష పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో క్యూలైన్లు కిక్కిరిశాయి. భక్తులు పూజలు చేసి మొక్కుబడులు తీర్చుకున్నారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది.

## విద్యుత్ బకాయిలు వెంటనే చెల్లించండి

కౌతాళం, ఏప్రిల్20, ప్రభాతవార్త ; మండలంలో పెండింగ్‌లో ఉన్న విద్యుత్ బకాయిలు వెంటనే చెల్లించి ప్రజలు సహకరించాలని విద్యుత్‌శాఖ ఏఈ నరసన్న అన్నారు. గురువారం ఆయన తన సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా చేసేందుకు విద్యుత్‌శాఖ కృషి చేస్తుందన్నారు. గత కొన్ని రోజులుగా పెండింగ్‌లో ఉన్న విద్యుత్ బకాయిలను చెల్లించాలని అగ్రికల్చర్ బిల్లు వెంటనే చెల్లించాలన్నారు. లేనిపక్షంలో విద్యుత్ కనెక్షన్ తొలగించడం జరుగుతుందన్నారు. మండలకేంద్రం కౌతాళంలో పెండింగ్‌లో ఉన్న బకాయిలు వినియోగదారుల ఇళ్ల వద్దకు వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. ఎవరైనా మన విద్యుత్ సిబ్బందికి తెలియకుండా విద్యుత్‌ను దొంగతనంగా వాడుతుంటే వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. ఈ సమావేశంలో లైన్‌ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, వెంకటేష్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు బస్‌స్టేషన్‌ను ప్రారంబించనున్న అర్టిసి చైర్మన్

కోవెలకుంట్ల, ఏప్రిల్ 20, ప్రభాతవార్త : కోవెలకుంట్ల పట్టణంలోని నేడు అర్టిసి బస్‌స్టేషన్‌ను చైర్మన్ మల్లికార్జునరెడ్డి ప్రారంబించనున్నారని డియం తిరుపతయ్య చెప్పారు. గురువారము అయన విలేకర్లతో మాట్లాడుతూ కోవెలకుంట్ల పట్టణంలో గతంలో నిర్మింఇ బస్‌స్టేషన్ శిథిలావస్థకు చేరడముతో యంయల్‌ఎ కాటసానిరామిరెడ్డి రూ 48లక్షలు మంజూరు చేయించారని చెప్పారు. ఈ నిదులతో నిర్మించి స్టేషన్‌ను యంయల్‌ఎ కాటసానిరామిరెడ్డితో కలిసి అర్టిసి చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి ప్రారంబిస్తారని చెప్పారు. ఈకార్యక్రమంలో అర్టిసి యండి ద్వారకా తిరుమలరావు ఇతర నాయకుల పాల్గొంటారని చెప్పారు.

## పేద యువతి వివాహానికి డాక్టరు వితరణ

కోవెలకుంట్ల, ఏప్రిల్ 20, ప్రభాతవార్త : పట్టణంలోని వైసిపి సీనియర్ నాయకుడు డాక్టరు రామిరెడ్డి పేద యువతుల వివాహాలకు లేదు రేపురా మరళా కలుసు అనేది లేకుండా శుభలేఖ పట్టుకుని వెల్లితే చాలు వారికి రూ 5000నగదును అందిస్తు అందరికీ చేయూత ఇస్తున్నారు. అందులో బాగంగా గురువారము స్థానిక యల్‌యంకాంపొండుకు చెందిన కుమారు కుమార్తెశ్రావణి వివాహానికి రూ 5000నగదను అందించారు.

## మసీదుకు వాటర్ డిప్రెషనర్ విరాళం

ప్యాపిలి ఏప్రిల్20(ప్రభాతవార్త): ప్యాపిలి పట్టణంలోని జామియా మసీదుకు గురువారం సుధాకర్‌రెడ్డి, సుధా దంపతులు వాటర్ డిప్రెషనర్‌ను విరాళంగా అందించారు. దాతలు మాట్లాడుతూ పవిత్రమైన మసీదులో నవాజ్ చయడం కోసం వచ్చే ముస్లీంలకు తాగునీటిని అందించడం కోసం వాటర్ డిప్రెసనర్‌ను అందించినట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో మసీదు అభివృద్ధికి తమ వంతు సహయ సహకారాలను అందిస్తామని ప్రకటించారు. జామియామసీదు కమిటి సభ్యులు తదితరులు పాల్గొనా న్నరు.

## ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

ఆదోని రూరల్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త : మాజీ సిఎం నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. టిడిపి మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ కె మీనాక్షినాయుడు, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చిన్నబాబు, రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరిల ఆద్వర్యంలో యువగళం క్యాంప్ నందు ఘనంగా నిర్వహించారు. 73కేజీల భారీ కేక్‌ను ఎస్‌సి సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెస్ రాజు, సజ్జ, అజయ్ తెలుగు యువత రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నవ్యాంధ్ర రూపశిల్పి చంద్రబాబు

పత్తికొండ, ఏప్రిల్ 20, ప్రభాతవార్త : నవ్యాంధ్ర రూపశిల్పి ఆంధ్రుల గుండెచప్పుడు నారా చంద్రబాబునాయుడు అని మండల టిడిపి నాయకులు అన్నారు. గురువారం నవ్యాంధ్ర తొలి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు నియోజకవర్గంలోని పత్తికొండ, తుగ్గలి, మద్దికెర, క్రిష్ణగిరి, వెల్దుర్తి మండలాల్లో రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ, మండల కమిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఘనంగా నిర్వహించారు.

## నిరుపేదలకు ఈద్ కిట్లు పంపిణీ

నంద్యాల హాస్పటల్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త: రంజాన్ పండుగను పురస్కరించుకుని నంద్యాల పట్టణం ఎన్జీఓ కాలనీలోని నారాయణ పాండే హైస్కూల్ ఆధ్వర్యంలో 100 మంది నిరుపేదలకు ఈద్ కిట్లను పాఠశాల నిర్వాహకులు డా.వి.యాకూబ్, వి.ఇషాక్ వలిలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ నెల సందర్భంగా జకాత్ రూపంలో ఈద్‌కిట్లను పంపిణీ చేయడం జరిగిందని ఇస్లాం ధర్మానుసారం తాము సంపాదించిన మొత్తంలో కొంత జకాత్ రూపంలో తీసిన డబ్బుతో గత పది సంవత్సరాలుగా నిరుపేద కుటుంబాలకు ఈద్ కిట్లను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ముస్లిం మత పెద్దలు ఇద్రుస్ మౌలానా, బషీర్ మౌలానా మాట్లాడుతూ నారాయణ పాఠశాల యాజమాన్యం చేస్తున్న సేవలు అభినందనీయమని అల్లా ఆశీసులు ఎల్లప్పుడు ఉంటాయన్నారు. ఈకార్యక్రమంలో సాయివాణి పాఠశాల కరస్పాండెంట్ హుస్సేన్‌బాషా, యూసుఫ్, అక్బర్ మౌలానా, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మలేరియా నివారణ పై వ్యాసరచన పోటీలు

బేతంచెర్ల, ఏప్రిల్20, ప్రభాతవార్త: ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక కస్తూర్బా గాంధీ పాఠశాల నందు గురువారం విద్యార్థినిలకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఇందులో వ్యాధి వ్యాప్తి చెందడానికి గల కారణాలను, వ్యాధి తీవ్ర రూపం దాల్చకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ వ్యాసాలు రాసిన విద్యార్థినిలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మలేరియా అధికారి రామకృష్ణయ్య, వైద్య సిబ్బంది రామాంజనేయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## గోనెగండ్ల ఎస్సీ కాలనీ వాసులకు రక్షణ కల్పించాలి

గోనెగండ్ల ఏప్రిల్ 20 ప్రభాతవార్త : 13 రోజుల క్రితం ఎండవేడిమికి పగిలిన కొండరాయి ఎస్సీ కాలనీలో సంఘటన చోటు చేసుకుంది. పగిలిన రాయిని పరిశీలించడానికి జిల్లా ఉన్నత అధికారులు, రాజాకీయ నాయకులు పరిశీలించి ఆ కాలనీ వాసులకు త్వరలో రక్షణ చర్యలు చేపట్టి అక్కడ నివసిస్తున్న కాలనీవాసులకు రక్షణ కల్పించాలని వారు కోరారు. అయితే ఇంతవరకు రక్షణ చర్యలు సున్యం అని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కరుణాకర్, అడ్వకేట్ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం ఎస్సీ కాలనీ హరిజనవాడ స్కూల్ దగ్గర నుంచి ప్రధాన రోడ్డుపై పిగిలిన రాయి సమస్యను త్వరగా పరిష్కరించాలని కాలనీ వాసులతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కరుణాకర్, గానుగ బాషా మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు కాలనీ వాసులను అన్ని విధాల ఆదుకుంటామని త్వరగా సమస్య పరిష్కరం చేస్తామని హామీ ఇచ్చి 13 రోజులు అయిందని తెలిపారు. నేటి వరకు రాయి తొలగించే పనులు చేపట్టలేదని అన్నారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా నిరసన చేపటారు. త్వరగ కాలనీ సమస్యలు తీర్చిలని తహశీల్దార్ వేణుగోపాల్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## 'ఇఫ్తార్ విందునిచ్చిన వైసీపీ నేత ..'

కొలిమిగుండ్ల, ఏప్రిల్ 20, ప్రభాతవార్త : మండలకేంద్రమైన కొలిమిగుండ్లకు చెందిన వైసీపీ నాయకులు ఉలువల నరసింహుడు ముస్లిం సోదరులకు గురువారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. పవిత్ర రంజాన్ మాసం పురష్కరించుకొని ఉపవాస దీక్షలు స్వీకరించిన ముస్లిం సోదరులకు స్థానిక మసీదులో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత గ్రంధాలయాధికారి మహబూబ్‌ఖాన్, పోలీస్ కానిస్టేబుల్ మహబూబ్‌వలి, ఉపాధ్యాయులు షేక్షావలి, బూడేన్‌సాహెబ్, హుశేని, బేకరి వెంకటేష్, శీను, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## 'మినీ గోకులం షెడ్లను పరిశీలించిన అధికారులు'

కొలిమిగుండ్ల, ఏప్రిల్ 20, ప్రభాతవార్త : మండలంలోని పెట్నికోట, నాయినిపల్లె తదితర గ్రామాల్లో మీనీ గోకులం పథకం కింద రైతులు నిర్మించుకున్న పశువుల షెడ్లను గురువారం ఎంపిడిఒ సుబ్బరాజు, పశు వైద్యాధికారిణి డా.పద్మావతి తదితరులు పరిశీలించారు. గతంలో నిర్మించుకున్న ఈషెడ్లకు ప్రస్థుతం నిధులు మంజూరు కావడంతో అధికారులు వాటిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎపిఒ గంగన్న, రాజబాబు, శేషన్న కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటిని పొదుపుగా వాడుకోండి

- సర్పంచ్ చలవాది రంగమ్మ

హొళగుంద, ఏప్రిల్ 20, ప్రభాతవార్త : మండల కేంద్రమైన హొళగుందలోని అన్ని వార్డులలో తాగునీటిని పొదుపుగా వాడుకోవాలని మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చలవాది రంగమ్మ, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్‌లు అన్నారు. ఈ సందర్బంగా జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామంలోని తహశీల్దార్ కార్యాలయం వెనుకభాగాన ఉన్న ఓహెచ్‌ఎస్‌ఆర్ 90వేల లీటర్ల నీటిట్యాంకును పంచాయతీ సిబ్బందితో శుభ్రపరిచి బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. ఈ సందర్బంగా పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్ మాట్లాడుతూ 15రోజులకోసారి ట్యాంకులను శుభ్రపరుస్తామని పేర్కొన్నారు. అలాగే గ్రామంలోని ఎల్‌ఎల్‌సి కాలువలో నీరు ఆగిపోవడంతో ఎస్‌ఎస్ ట్యాంకు ద్వారా నీరు అందిస్తామన్నారు. ఐదురోజులకోసారి వంతుల వారిగా వార్డులకు నీరు అందిస్తామన్నారు. గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తకుండ చూస్తామని వారు పేర్కొన్నారు. గ్రామస్తులు కూడా నీటిని పొదుపుగా వాడుకొని గ్రామ పంచాయతీకి తోడ్పాటు అందించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తనయుడు పంపాపతి, వాటర్‌మెన్ గోపాల్, ఎల్లప్ప, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసేందుకు వెళ్తే కండువా వేశారు..

- మేం వైసిపి పార్టీలో చేరలేదు

పత్తికొండ, ఏప్రిల్ 20, ప్రభాతవార్త : బంధువల పని నిమిత్తం ఎమ్మెల్యేను కలిసేందుకు వెళ్తే మా మెడలో కండువా వేశారు. ఫోటో తీసి వైసిపిలో చేరినట్లు సోషల్ మీడియాలో కథనాలు ఇచ్చారు. మేము తెలుగుదేశం కార్యకర్తలం మేము వైసిపి పార్టీలో చేరలేదంటూ పత్తికొండ పట్టణం చాకలి వీధికి చెందిన చెవుల సూరి, అంజి, నరసింహ, విజయ్‌లు అన్నారు. టిడిపి కార్యాలయంలో గురువారం వారు విలేకర్లతో మాట్లాడుతూ సమీప బంధువులు ఎమ్మెల్యేని కలిసినందుకు వెళ్తూ అక్కడే బేల్దారి పనులు చేస్తున్న తమను వెంట రావాలని కోరడంతో 10మంది వెళ్లడం జరిగిందన్నారు. అక్కడ కండువాలు వేస్తుంటే ఇదేంటని ప్రశ్నించామని ఎమ్మెల్యేను కలిసేటప్పుడు ఇలాంటివి సాధారణమని చెప్పారన్నారు. అలా ఎమ్మెల్యేతో కలిసి దిగిన ఫోటోలు సోషల్ మీడియా, మీడియాలో పెట్టి వైసిపిలోకి చేరిన యువకులంటూ ప్రచారం చేశారన్నారు. తాము మొదటి నుంచి టిడిపి కార్యకర్తలం అని ఎప్పటికీ టిడిపి కార్యకర్తలమేనని పనిమీద ఎమ్మెల్యేని కలిసిన వారికి ఇలా కండువాలు వేసి పార్టీలో చేరాలని ప్రచారం చేయడం దారుణమన్నారు. మేము ఎప్పటికీ టిడిపి కార్యకర్తలమేనని మా నాయకుడు కెఈ శ్యాంబాబు అని ఆయన గెలుపుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

## ఘనంగా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు

తుగ్గలి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 73వ జన్మదిన వేడుకలను మండల పరిధిలోని జొన్నగిరి, మీటే తాండ గ్రామపంచాయతీలలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు, ఉపాధ్యక్షులు వెంకట్‌రాముడుచౌదరి, ఎస్‌టి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాము నాయక్‌లతో పాటు మరింత మంది టిడిపి నాయకుల ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి టిడిపి నాయకులు ఆనందోత్సహంగా చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలను తీర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఓబులేష్, ఫోటో కృష్ణ, హోటల్ మల్లి, చంద్రతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక వారోత్సవాల్లో.. రక్తదాన శిబిరం ఏర్పాటు

నంద్యాల టెక్కె, ఏప్రిల్ 20, ప్రభాతవార్త: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా నంద్యాల పట్టణంలోని అగ్నిమాపక కేంద్రంలో గురువారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రాంతీయ అగ్నిమాపక అధికారి ఎం.భూపాల్‌రెడ్డి, ప్రభుత్వాసుపత్రి సూపరెండెంట్ ప్రసాద్‌రావు ముఖ్యఅతిథులుగా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి దాతలకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈసందర్భంగా అగ్నిమాపక అధికారి భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ మేఘన కోచింగ్ సెంటర్‌కు చెందిన విద్యార్థులు మరియు అగ్నిమాపక సిబ్బందితో కలిపి 46మంది రక్తదానం చేశారని తెలిపారు. రక్తదానం చేసిన దాతలను అభినందిస్తున్నామని అత్యవసర సమయాల్లో అనేకమంది రక్తం దొరకక ఇబ్బందులు పడుతుంటారని అలాంటి వారికి ఇలాంటి రక్తదాన శిబిరాల ద్వారా సేకరించిన రక్తం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ముఖ్యంగా అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రజలకు వివరించామన్నారు. ఈకారక్రమంలో మెడికల్ ఆఫీసరు లింగేశ్వరరావు, నంద్యాల జిల్లా విపత్తు స్పందన మరియు అగ్నిమాపక అదికారి ఎస్.జయన్న, జిల్లా సహాయ అగ్నిమాపక అధికారి బి.యోగేశ్వరరెడ్డితో పాటు అగ్నిమాపక సిబ్బంది, రామకృష్ణ కళాశాల, మేఘన కోచింగ్ సెంటర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం స్వాధీనం.. వ్యక్తి అరెస్ట్..



కోసిగి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త : మండల పరిధిలోని జంపాపురం గ్రామానికి చెందిన యదలాపురం భీముడు అనే వ్యక్తి నుండి 90 కర్ణాటక అక్రమ మద్యంను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ రాజారెడ్డి గురువారం విలేకర్లకు తెలిపారు.. గ్రామంలోని శ్రీ బసవేశ్వర దేవాలయం సమీపంలో ఈ అక్రమ మద్యంను సంచిలో ఉంచుకుని ఉండగా అటువైపు వెళ్తున్న పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించడంతో గమనించిన పోలీసులు అతనిని పట్టుకుని విచారించడం జరిగిందన్నారు.. తన వద్ద ఉంచుకున్న సంచిని సోదా చేయగా అందులో 90 కర్ణాటక టెట్రా ప్యాకెట్లు ఉన్నట్లు గుర్తించామన్నారు.. దీంతో భీముడిని అరెస్ట్ చేసి అతని వద్దనున్న అక్రమ మద్యంను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ రాజారెడ్డి తెలిపారు..

## పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

- పారిశుద్ధ్య కార్మికులకు యూనిఫారం పంపిణీ
- వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గుండం శేషిరెడ్డి

బనగానపల్లె, ఏప్రిల్20, ప్రభాతవార్త: పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గుండం శేషిరెడ్డి అన్నారు. మండలంలోని పలుకూరు గ్రామ పంచాయతీకి చెందిన 25 మంది పారిశుద్ధ్య కార్మికులకు రూ.80వేలు విలువ చేసే యూనిఫారం దుస్తులను ముఖ్య అతిథిగా హాజరైన వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గుండం శేషిరెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గుండం శేషిరెడ్డి మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల విధులు వర్ణించలేనివన్నారు. పలుకూరు గ్రామంలో నిత్యం ప్రజల రాకపోకలు ఎక్కువగా ఉంటాయని అదే విధంగా మైనింగ్ ఎక్కువగా ఉంటుందని ఇందుకు తగ్గట్లు పారిశుద్ధ్య కార్మికులు ప్రతి నిత్యం పలుకూరు గ్రామాన్ని సుందరంగా ఉంచడానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తుంటారన్నారు. వారి సేవలు మరువలేనివని గుండం శేషిరెడ్డి పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ ఈవో శ్రీనివాసులు, సర్పంచ్ కోనేటి సుమలత, సచివాలయ కన్వీనర్ వెంకటేష్, జాను, రాంబాబు, పంచాయతీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రప్రభుత్వాన్ని గద్దె దింపుదాం

వెల్దుర్తి, ఏప్రిల్20, ప్రభాతవార్త : ప్రజావ్యతిరేకపాలనను అందిస్తున్న కేంద్రప్రభుత్వాన్ని గద్దె దింపుదామని సిపిఐ పట్టణ కార్యదర్శి టి.క్రిష్ణ, సిపిఎం జిల్లా నాయకులు నగేష్‌లు అన్నారు. వెల్దుర్తి మండలంలో వారు చేస్తున్న ప్రచారభేరి పాదయాత్ర గురువారంతో 7 రోజులకు చేరింది. మండలంలోని సూదేపల్లి గ్రామంలో వారు పార్టీ నాయకులతో కలిసి పాదయాత్ర చేస్తూ ప్రజలతో మాట్లాడారు. డిజిటల్ మేకిన్ ఇండియా నినాదాలతో ప్రజలను నిలువున మోసం చేస్తున్న మోడీ హఠావో దేశ్ బఛావో అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం నాయకులు రాజు, చిన్నమాదులు, ఎల్లప్ప, చిలిపిక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఆప్పాస్ ఇంటర్మీడియట్ పబ్లిక్‌పరీక్షలు ప్రారంభమయ్యాయి

కర్నూలు విద్య, ఏప్రిల్ 20, ప్రభాతవార్త: జిల్లాలో అప్పాస్ ఇంటర్మీడియట్ ఏప్రిల్-2023 పబ్లిక్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఈపరీక్షలకు గాను మూడవ రోజు గురువారం నిర్వహించబడిన పరీక్షకు 142 మంది విద్యార్థిని విద్యార్థులు ధరఖాస్తు చేసుకోగా 123 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. 25 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. అలాగే మధ్యాహ్నం నిర్వహించబడిన పరీక్షకు మొత్తం 96 మంది విద్యార్థిని విద్యార్థులు ధరఖాస్తుచేసుకోగా 75 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారు. 21 మంది గైర్హాజరాయ్యరు. పరీక్షల్లో ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని జిల్లా విద్యాశాఖాధికారి కర్నూలు వారు తెలిపారు.

## ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని తరిమికొట్టండి

బేతంచెర్ల, ఏప్రిల్20, ప్రభాతవార్త: కేంద్రంలో ప్రజావ్యతిరేక విధానాలను అమలుచేస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని సీపీఎం నాయకులు యల్లయ్య, వై.బి.వెంకటేశ్వర్లు, ఈశ్వరయ్యలు పిలుపునిచ్చారు. మండలంలోని గ్రామాల్లో 20వ తేది నుండి 26వ తేది వరకు నిర్వహించే ప్రచార భేరి కార్యక్రమాన్ని గురువారం వారు ప్రారంభించారు. అనంతరం కేంద్రంలో ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్న బీజేపీ ప్రభుత్వం పై వారు నిప్పులు చేరిగారు. ప్రతిఒక్కరికి ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాల పట్ల అవగాహన కల్పించడమే ప్రచారభేరి లక్ష్యమని వారన్నారు. అలాగే ప్రజా వ్యతిరేక విధానాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు, సీపీఎం నాయకులు, కార్యకర్తలు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మండల పరిషత్ సమీక్ష సమావేశం

ఉయ్యాలవాడ, ఏప్రిల్ 20, ప్రభాతవార్త: మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఉయ్యాలవాడ నందు మండల పరిషత్ అభివృద్ధి అధికారి అధ్యక్షతన గురువారం అంగన్‌వాడీ టీచర్లు, పంచాయితీ కార్యదర్శులతో జనన, మరణ నమోదు, ఎస్‌డిజి సర్వే, అధార్ అప్‌డేషన్ ఇతర విషయాలపై సమావేశం నందు చర్చించడం జరిగింది. సమావేశానికి ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శైలజ, విస్తరణాధికారి ఉమామహేశ్వర్‌రావు, అంగన్‌వాడీ టీచర్లు, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 24 విజయవాడలో జై భారత్ సత్యాగ్రహ సభ

కర్నూలు విద్య, ఏప్రిల్ 20, ప్రభాతవార్త: ఈనెల 24న విజయవాడలో జైభారత్ సత్యాగ్రహసభ బహిరంగ సభ విజయవంతం చేద్దామని జిల్లా డిసిసి ప్రధాన కార్యదర్శి కొత్తూరు సత్యనారాయణగుప్తా అన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై మోడీ వ్యవహారిస్తున్న తీరు ఆయనపై పెడుతున్న కేసులు కక్షసాధింపు చర్యల్లో భాగంగా ప్రతి కార్యకర్త ప్రతిఘటించాలని ఆయన కోరారు. పరువునష్టం కేసు బనాయించి పార్లమెంటులో అనర్హత వేటు వేయడం జరిగిందన్నారు. అందుకు నిరసిస్తు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్రమరాజు అధ్వర్యంలో ఈనెల 24న విజయవాడ జింఖానా మైదానంలో జైభారత్ సత్యాగ్రహ బహిరంగ సభ జరుగుతుందని ఈసభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ నాయకులు, నియోజకవర్గాల ఇంచార్జీలు, డిసిసి కార్యవర్గ సభ్యులు, కర్నూలు సిటి, కాంగ్రెస్ అనుబంధ సంస్థలైన మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఐఎన్‌టియుసి, ఎన్‌ఎస్‌యుఐ, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ సెల్, సేవాదళ్, కిసాన్‌సెల్, డాక్టర్ సెల్, సేవాదళ్, మండల కాంగ్రెస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సమన్వయ కర్తలు కర్నూలు జిల్లా నుంచి అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు.

## ఇఫ్తార్ విందు ఇచ్చి ముసీం మత పెద్దలను ఘనంగా సన్మానించిన సర్పంచ్

శిరివెళ్ల, ఏప్రిల్ 20, ప్రభాతవార్త: ముస్లీం సంక్షేమం కోసం తమ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని వైయస్ఆర్ కా ంగ్రెస్ పార్టీ యువ నాయకులు దేవాదాయ ధర్మదాయశాఖ ఆలయ చైర్మన్ జింకల నారాయణ పేర్కొన్నారు. బోయలకుంట్ల గ్రామంలని మసీదులో సర్పంచ్ జింకల నాగన్న, సొసైటి చైర్మన్ శివలింగం, ఆలయ చైర్మన్ జింకల నారాయణ అధ్వర్యంలో ఘనంగా ముస్లీంలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి ఘన సన్మానం చేశారు. ఈకార్యక్రమానికి కో-అప్సన్‌మెంబర్ జబ్బార్, మసీదు కమిటీ సభ్యులు, ఇతర ముస్లీం కమ్యూనిటి పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈసందర భంగా వారు మాట్లాడుతూ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ముస్లీం సంక్షేమం కోసం ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు కేటాయించిందన్నారు. గత ప్రభుత్వాలు మైనార్టీలను పట్టించుకోవడం లేదని మైనార్టీల బాగోగులు చూసింది వైసీపీ ప్రభుత్వమే అన్నారు. ఇఫ్తార్ విందు అనంతరం ముస్లీం పెద్దలను మతసాంప్రదాయబద్దంగా గౌరవించి పట్టుశాలువలతో సన్మానం చేశారు.

## జీఓ నంబరు 52ను రద్దు చేయాలి-ఏఐబీఎస్‌ఎస్

నంద్యాల టెక్కె, ఏప్రిల్ 20, ప్రభాతవార్త: గిరిజనులకు ఇబ్బంది కలిగించే జీఓ నంబరు 52ను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రద్దుచేయాలని కోరుతూ ఆలిండియా బంజార సేవా సంఘం(ఏఐబీఎస్‌ఎస్) నాయకులు గురువారం ఎంపి పోచా బ్రహ్మానందరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఏఐబీఎస్‌ఎస్ రాష్ట్ర అధ్యక్షులు వెంకటరమణ నాయక్ మాట్లాడుతూ ఇప్పుడిప్పుడే గిరిజనులు అభివృద్ధి బాటలో పయనిస్తూ ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందుతున్న సమయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జీఓ 52ను తీసుకు రావడం దారుణమన్నారు. బోయ, వాల్మీకి, బెంతు, ఒరియా కులాలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు అసెంబ్లీలో తీర్మానం చేయడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నామన్నారు. ఇలాంటి సమయాల్లోనే గిరిజనులంతా ఏకతాటిపై నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆర్థికంగా, రాజకీయంగా అన్ని విధాలుగా అభివృద్ధిలో ఉన్న ఇతర కులస్తులను ఎస్టీ జాబితాలో ఎలా చేరుస్తారని ప్రశ్నించారు. ఇప్పటికైనా జీఓ 52ను తక్షణం రద్దు చేయాలని లేనిపక్షంలో రానున్న రోజుల్లో గిరిజనులతో ఉద్యమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకర్ నాయక్, స్వామి నాయక్, ఎస్‌కే.బాలానాయక్, విజయ్ నాయక్, కృష్ణా నాయక్, రంగస్వామి నాయక్, సుధాకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## యువతి అదృశ్యం

బనగానపల్లె, ఏప్రిల్20, ప్రభాతవార్త: మండలంలోని నందివర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలోని పలుకూరు గ్రామానికి చెందిన దూదేకుల చిన్న ఉసేని కుమార్తె దూదేకుల మౌనిక అనే యువతి అదృశ్యమైనట్లు నందివర్గం ఎస్ఐ రామాంజనేయరెడ్డి తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు దూదేకుల మౌనిక కపడలో ఒక ప్రైవేట్ కాలెజి నందు బీ ఫార్మసీ మొదటి సంవత్సరం చదువుతుందన్నారు. ఈ నెల 14వ తేదిన యువతి ఇదే గ్రామంలోని తన జేజినాయన ఇంటి వెలుతున్నా చెప్పి తిరిగి రాలేదని గ్రామంలో, బంధువులు, స్నేహితుల వద్ద విచారించినా ఆచూకీ దొరకలేదని, యువతి పింక్ కలర్ పంజాబీ డ్రస్ వేసుకుందని, ఎత్తు 5అడుగులు ఉంటుందని తండ్రి దూదేకుల చిన్న ఉసేని ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామాంజనేయరెడ్డి తెలిపారు.

## టైలర్ బాబు భౌతికకాయానికి సంతాపం తెలిపిన బీసీ రాజారెడ్డి

బనగానపల్లెరూరల్, ఏప్రిల్20, ప్రభాతవార్త: బనగానపల్లె పట్టణంలోని స్థానిక లాల్ మసీదు వద్ద నివాసముండే టైలర్ బాబు(90) అలియాస్ ముక్క బాబు బీసీ కుటుంబానికి వీరాభిమాని. టైలర్ బాబు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం ఆకస్మికంగా మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి టైలర్ బాబు నివాసం వద్దకు వెళ్లి ఆయన భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బీసీ రాజారెడ్డి మృతుని కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర భంగా బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో టైలర్ బాబు కుటుంబానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ వారికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. బీసీ రాజారెడ్డి వెంట బనగానపల్లె నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు రాయలసీమ సలాం, వార్డుమెంబర్ టిప్‌టాప్ కలాం, అహమ్మద్ ఉసేన్, రఫి, జహీర్, కార్పెంటర్ షబ్బీర్, ఖైరత్ అలీ, ఎస్.ఇశాక్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాల్లో ప్రవేశానికి ఈనెల 23న పరీక్ష

కర్నూలు విద్య, ఏప్రిల్ 20, ప్రభాతవార్త: రాష్ట్ర సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో ప్రవేశానికి-(2023-24) ఈనెల 24న పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి జిల్లా గురుకుల సమన్వయ కర్త డా.ఐ శ్రీదేవి తెలిపారు. కర్నూలు జిల్లాలో 8, నంద్యాల జిల్లాలో 6 పరీక్ష కేంద్రాల్లో ఐదవ తరగతిలో 1040 సీట్ల కోసం 10514 మంది విద్యార్థులు, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో 1400 సీట్లకు 6056 మంది విద్యార్థులు ధరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ఉదయం 5వ తరగతి విద్యార్థులకు 10 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం ఇంటర్మీడియట్ విద్యార్థులకు 2 గంటల నుంచి 4.30 గంటల వరకు పరీక్ష జరుగుతుందని ధరఖాస్తు చేసుకున్న విద్యార్థులు పరీక్ష కే ంద్రానికి ఒక గంట ముందుగానే చేరుకోవాలని తెలిపారు. ఐదవ తరగతి విద్యార్థులు హెటిటిపిః//ఏపీజిపిసిఇటి. ఏపీసిఎఫ్ఎస్ఎస్.ఇన్, ఇంటర్మీడియట్ విద్యార్థులు హెచ్‌టిటిః//ఏపీజిపిసిఇటి. ఏపీసిఎఫ్ఎస్ఎస్.ఇన్/ఐఎన్‌టిఇఆర్ వెబ్‌సైట్ ద్వారా ఈనెల 18 నుంచి హాల్ టిక్కెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. హాల్ టిక్కెట్‌లో ఫోటో తప్పుగా వున్న వారు ఖచ్చితంగా హెచ్ఎం ధృవీకరించబడిన స్టడి సర్టిఫికెట్, మరియు ఓరిజినల్ అధార్‌కార్డు తీసుకొని రావాలేను. లేని యేడల పరీక్షహాల్‌లోకి అనుమతించబడరు.

## అంగన్‌వాడీ టీచర్ల అయా పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ

-నేటి నుంచి మే 1వతేది లోపల ధరఖాస్తులు

నంద్యాల, ఏప్రిల్ 20, ప్రభాతవార్త: నంద్యాల జిల్లా పరిధిలోని 6 ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో 5 మెయిన్ అంగన్‌వాడీ కార్యకర్తలు, 35 అంగన్‌వాడీ అయాల నియామకం కొరకు అర్హులైన స్త్రీ అభ్యర్థుల నుంచి ధరఖాస్తులు కోరబడుతున్నాయని జిల్లా స్త్రీ శిశు అభివృద్ధి సాధికారిత అధికారిణి టిఆర్ఎం చంద్రకళ గురువారం తెలిపారు. జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ అదేశాల మేరకు ఈ నియామకాలు చేపట్టినట్లు ఈనెల 21 నుంచి మే నెల 1వ తేదిలోపల అర్హులైన వారు సంబంధిత సిడిపిఓ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలన్నారు. అంగన్‌వాడీ కార్యకర్త పోస్టుకు 10వ తరగతి పాస్ అయి మీని అంగన్‌వాడీ కార్యకర్తకు, అంగన్‌వాడీ అయా పోస్టులకు 7వ తరగతి పాస్ అయి ఉండాలన్నారు. 1-07-2022 నాటికి 21 సంవత్సరాలు నిండి 35 సంవత్సరాల లోపు ఉండాలన్నారు. పెళ్లి అయి అదే గ్రామంలో నివసించువారై ఉండాలి. నియామకంలో రూల్‌అఫ్ రిజర్వేషన్ పాటించబడుతుంది. ఖాలీల వివరాలు సిడిపిఓ కార్యాలయంలో తెలుసుకోవాలి. ధరఖాస్తులు అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

## ఆరాధన మహోత్సవ పోటీల జాతర...



**మిడుతూరు, ఏప్రిల్20, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన మిడుతూరులో శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవం సందర్భంగా మే 1, 2 తేదీల్లో మిడుతూరు గ్రామ ప్రజలు, కాతా రామచంద్రారెడ్డి బ్రదర్స్, సన్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వివిధ రకాల పోటీల జాతరను నిర్వహించనున్నారు. మే 1వ తేదీన రాష్ట్రస్థాయి 6 పండ్ల వృషభరాజ్యముల బండలాగుడు పోటీల్లో గెలుపొందిన జతలకు మొదటి, రెండవ, మూడవ, నాలుగవ, ఐదవ, ఆరవ బహుమతులుగా రూ.40 వేలు, రూ.30 వేలు, రూ.20 వేలు, రూ.15 వేలు, రూ.10 వేలు, రూ.6 వేల నగదును ఇవ్వనున్నారు. అదేవిధంగా ఒకటవ తేదీన గుర్రపు పందెంలో మొదటి, రెండవ, మూడవ, నాలుగవ, ఐదవ బహుమతులుగా విజేతలకు 25 తులాలు, 20 తులాలు, 15 తులాలు, 10 తులాలు, ఐదు తులాల వెండిని అందజేయనున్నారు. 2వ తేదీన గ్రామ గాడేపు ఎద్దుల పందెంలో పాల్గొన్న విజేతలకు మొదటి, రెండవ, మూడవ, నాలుగవ బహుమతులుగా రూ.10 వేలు, రూ.7500, రూ.5 వేలు, రూ.3 వేలు నగదును అందజేయనున్నారు. అదేరోజు ఆటో రివర్స్ పందెంలో మొదటి, రెండవ, మూడవ విజేతలకు రూ.2 వేలు, రూ.1000, రూ.500 నగదును, అదేవిధంగా ట్రాక్టర్ రివర్స్ పోటీల్లో గెలుపొందిన మొదటి, రెండవ, మూడవ బహుమతులుగా రూ.2 వేలు, రూ.1000, రూ.500 నగదును అందజేయనున్నారు. అలాగే నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గౌరు వెంకటరెడ్డి, నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డి, నందికొట్కూరు మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ గుండం రమణారెడ్డిలు ముఖ్యఅతిథులుగా పాల్గొననున్నారు. ఈ యేడాది ఆరాధన ఉత్సవానికి పోటీలు అధికంగా ఉండడంతో భక్తుల సందడితో పండగే పండగ వాతావరణం నెలకొనుంది.

## ముస్లీం సోదరులకు ఎంఎల్ఏ తరుపున ఇఫ్తార్..

:-నమాజ్‌లో పాల్గొన్న ఇంచార్జీ మురళీమోహన్‌రెడ్డి..




**కోసిగి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలలో ఉంటున్న ముస్లీం సోదరులకు మంత్రాలయం ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి తరుపున ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసారు.. గురువారం రాత్రి కోసిగిలోని నూరాని మసీద్‌లో జరుగుతున్న నమాజ్‌లకు మండల ఇంచార్జీ మురళీమోహన్‌రెడ్డి హాజరై ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా మురళీమోహన్‌రెడ్డి మాట్లాడుతూ రంజాన్ మాసం చాలా పవిత్ర మాసమని ప్రపంచ వ్యాప్తంగా ముస్లీం సోదరులు నెలరోజుల పాటు ఉపవాసాలతో అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు చేస్తారన్నారు..చెడుకు దూరంగా నిరంతరం అల్లాను స్మరించుకుంటూ మంచి కోసం తపించే మాసమన్నారు..రంజాన్ మాసం సందర్భంగా మండలంలోని ముస్లీం సోదరులందరికి ఆయురారోగ్యాలు, సుఖశాంతులు కలగాలని మనసుస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు..అనంతరం ఉపవాస దీక్షను విరమించిన ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందును అందించారు.. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లవకుశ ఈరన్న, వైకాపా మండల అధ్యక్షులు ఆదినారాయణశెట్టి, సింగల్‌విండో అద్యక్షులు మహాంతేష్‌స్వామి, బుల్లి నరసింహులు, మాణిక్యరాజు, నాడిగేని నాగరాజు, కొరివి నాగరాజు, జంగాల అయ్యప్ప, ముస్లీం పెద్దలు హాజీ ఉస్మాన్, నూర్‌అహ్మద్, ఖలీల్‌అహ్మద్, రహీం, సోఫీరజాక్, గౌస్‌ఖాన్, సుల్తాన్, మసీద్‌పెద్దలు, తదితరులు పాల్గొన్నారు..

## శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరీదేవిని దర్శించుకున్న కార్పోరేషన్ చైర్‌పర్సన్



**నందికొట్కూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** పట్టణంలో వెలసిన శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరీదేవిని గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పోరేషన్ (లేపాక్షి) చైర్‌పర్సన్ బడిగించల విజయలక్ష్మి, బీసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శీ బడిగించల చంద్రమౌళీ అమ్మవారిని దర్శించుకున్నారు. ముందుగా ఆలయ కమిటీ నిర్వాహకులు చైర్‌పర్సన్‌కు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలను అర్చకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా తొగటవీరక్షత్రియ సంఘం అధ్యక్షులు కొప్పుల సత్యనారాయణ, అలయ కమిటీ అధ్యక్షులు కొరముట్ల రవీంద్రబాబు, ఉపాధ్యాక్షులు దేశెట్టి శ్రీనువాసులు, ప్రధాన కార్యదర్శి పాణ్యాం వేణు, కమిటీ సభ్యులు పూజారిబాబు, జల్లురాము, కొప్పుల బాలరాజు, పాణ్యంరాము, మాయకుంట్ల కృష్ణ, శీలం గిరి, కొప్పుల వెంకటేష్, మహిళా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడిని సీఎం చేయడమే లక్ష్యంగా ముందుకెళ్దాం... ; టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు



**కౌతాళం, ఏప్రిల్20, ప్రభాతవార్త ;** ప్రతి కార్యకర్త టీడీపీ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకెళ్లాలని జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు చెన్నబసప్ప పేర్కొన్నారు. గురువారం టీడీపీ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మదిన సందర్భంగా పార్టీ కార్యాలయంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. నాయకులు, కార్యకర్తల మధ్య కేకు కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాల్లో సంక్షేమ పాలన అందించడంలో చంద్రబాబునాయుడికి సాటి ఎవరూ రారని, అపరచాణక్యుడిగా పేరుపొందిన చంద్రబాబునాయుడు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవించాలని, మరెన్నో పుట్టిన రోజులు ప్రజల మధ్య జరుపుకోవాలని, వచ్చే ఎన్నికల్లో వైసీపీ పాలన అంతమై రాష్ట్రంలో టీడీపీ పాలన రావాలని ఆకాంక్షించారు. మరోసారి చంద్రబాబునాయుడిని ముఖ్యమంత్రిగా ఆంధ్ర ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుపొందిన చంద్రబాబు సీఎం కావడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో తుగ్లక్ పాలన నడుస్తుందని, అభివృద్ధి కుంటుపడిందన్నారు. రాబోవు రోజుల్లో చంద్రబాబునాయుడు పార్టీకి అండగా ఉంటూ పార్టీని బలోపేతం చేసి, ముఖ్యమంత్రిని చేయాలన్నది తమ లక్ష్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వెంకటరెడ్డి, కొట్రేష్‌గౌడ్, కాశీవిశ్వనాథ్, అబ్దుల్‌రహిమాన్, రాజబాబు, ఉమేష్, మంజు, రాజానంద్, కురుగోడు సిద్ధు, రమేష్గౌడ, భీమయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గడప గడపకు సంక్షేమ పాలన - ఎమ్మెల్యే శ్రీదేవమ్మ



**తుగ్గలి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** ప్రజలందరికి సంక్షేమ పాలన అందించే దిశగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న నవరత్నాలతో సంతోషాలు విరాజిల్లుతున్నాయని పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ అన్నారు. గురువారం మండల పరిధిలోని ఎద్దులదొఒడ్డి, కోతికొండ గ్రామాల్లో స్థానిక వైసిపి నాయకులు వైస్ ఎంపిపి మల్లికార్జునరెడ్డితో పాటు మండల నాయకులు కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే శ్రీదేవమ్మ గ్రామాల్లోని సమస్యలు వింటూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ బుక్‌లెట్లను గడప గడపకు వెళ్లి అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిఎం జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా అర్హులుగా ఉన్న వారందరికి అందుతున్నాయన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఒక జగనన్నతోనే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి పులికొండ నాయక్, మండల కన్వీనర్ జిట్టా నాగేష్, సచివాలయ మండల కన్వీనర్ హనుమంతు, మైనార్టీ వక్ఫ్‌బోర్డు చైర్మన్ హుస్సేన్, రాతన మోహన్‌రెడ్డి, ఉమా మహేశ్వరరెడ్డి, అట్లా గోపాల్ రెడ్డి, అట్లా బసిరెడ్డి, తుగ్గలి మోహన్‌రెడ్డి, కొట్టాల వెంకట్ రాముడు, జొన్నగిరి గుంత రఘు, సోమశేఖర్ రెడ్డి, శభాష్‌పురం రాఘవరెడ్డి, కోతి కొండ ఈశ్వర్‌రెడ్డి, చిరంజీవి, ఎద్దులదొడ్డి సుధాకర్, ముక్కెళ్ల గిడ్డయ్య, చంద్రన్న, లక్ష్మణస్వామి, వెంకటేష్, రాంకొండ చంద్రశేఖర్‌రెడ్డి, ఆయా శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులున్నారు.

## నాయీ బ్రాహ్మణులకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుంది

:- తెలుగుదేశం పార్టీ మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ



**ఆదోని రూరల్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** నాయీ బ్రాహ్మణులకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని తెలుగుదేశం పార్టీ మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ అన్నారు. గురువారం పట్టణంలోని శ్రీ అనంత మంగళాంజనేయ నాయీబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు ఎంజి ఈరన్నగౌడ్ ఆద్వర్యంలో నిర్వహించారు. వివిధ పార్టీల ప్రజాసంఘాలు రౌండ్‌టేబుల్ సమావేశం నందు గుడిసె కృష్ణమ్మ మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణులు తరతరాల నుంచి వస్తున్న వారి చేతి వృత్తి అయినటువంటి కటింగ్ షాప్ మరియు వాయిద్య కళాకారులు వృత్తికి ఇతర కులస్తులు గండి కొడుతున్నారు కనుక వారి చేతి వృత్తిని క్రీస్తు పూర్వం నుంచి మొట్టమొదటిసారిగా నాయీ బ్రాహ్మణులు అంటే వైద్య వేదం నాయి బ్రాహ్మణ అని పిలిచేవారు ఇప్పుడు వీరి చేతి వృత్తి అయినటువంటి కులవృత్తిపై ఎన్నో కుటుంబాలు జీవనాధారంగా నివసిస్తున్నాయని అలాంటి కులవృత్తిపైనే పుట్టగొడుపుతున్న అగ్రవర్ణాలు ఎదురుకోవడానికి తెలుగుదేశం పార్టీ ఎప్పుడు ముందుంటుందన్నారు. వైసిపి ప్రభుత్వం బిసి కులవృత్తులను విస్మరించిందని కావున రాబోయే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రాగానే తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి నాయీబ్రాహ్మణులకు తగిన న్యాయం చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈ రౌండ్‌టేబుల్ సమావేశానికి విచ్చేసిన వివిధ ప్రజాసంఘాల నాయకులు, ఆయా పార్టీల నాయకులు కూడా నాయీ బ్రాహ్మణులకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ బోయ నీలకంఠప్ప, హిందూ విరాట్ రాష్ట్ర అధ్యక్షులు రామాంజనేయులు, వైసిపి మాజీ కౌన్సిలర్ బోయ నాగేంద్ర, బిసి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దస్తగిరి, మాల మహానాడు సంఘం నాయకులు కుమారస్వామి, ఆంజనేయులు, కాపు సంఘం అధ్యక్షుడు లక్ష్మన్న, బిసి సంఘం నాయకులు ఎండి బసవరాజు, సిపిఐ నాయుడు నాగరాజు, నాయీబ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డేమాన్ గోపాల్, గౌరవ అధ్యక్షులు రామకృష్ణ, మాజీ కౌన్సిలర్ మల్లికార్జున, గిరిధర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎస్‌వి మోహన్‌రెడ్డి



**కర్నూలు రూరల్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** మండలంలోని వెంకాయపల్లె ఎల్లమ్మ గ్రామ సమీపాన వెలసిన వెంకాయపల్లె ఎల్లమ్మ అమ్మవారిని గురువారం మాజీ ఎమ్మెల్యే ఎస్‌వి మోహన్‌రెడ్డి ఆయన సతీమణి విజయ మనోహరిలు దర్శించుకున్నారు. అమావాస్య సందర్భంగా ఎల్లమ్మ అమ్మవారి దర్శనానికి వచ్చిన మాజీ ఎమ్మెల్యే దంపతులను ఆలయ చైర్మన్ బేతం కృష్ణుడు వైసిపి మహిళా రాష్ట్ర నాయకులు నాగేశ్వరి నాయుడులు ఆలయ మర్యాదలతో ఆహ్వానించి వెంకాయపల్లె అమ్మవారి నిజరూప దర్శనం పుట్టుసిలగా వెలసిన అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించి శాలువా, పూలమాలతో వారిని సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్‌వి మోహన్‌రెడ్డి దంపతులు మాట్లాడుతూ అమ్మవారి దర్శనం చేసుకోవడం మాకు ఆనందాన్ని ఇచ్చిందని వారన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరు సుఖసంతోషాలతో చల్లగా ఉండాలని వారు అమ్మవారిని వేడుకున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి చిన్నయ్య, ఎల్లరాజు, గార్గేయపురం వైసిపి మండల నాయకులు గోవర్ధన్, ఆలయ అటెండర్ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కోలుకోలేక వ్యక్తి మృతి



**బేతంచెర్ల, ఏప్రిల్20, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొలుములపల్లె గ్రామానికి చెందిన వడ్డె గొడ్డెండ్ల సురేష్(38) అనే వ్యక్తి చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందినట్లు హెడ్ కానిస్టేబుల్ బాలాజీ సింగ్ గురువారం తెలిపారు. వివరాల మేరకు సురేష్ ఆర్థికంగా ఇబ్బందులకు గురై మానసిక ఆందోళనతో ఈనెల 16వ తేదిన పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు. కర్నూలులో చికిత్స పొందుతూ మృతి చెందాడని భార్య రత్నాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ బాలాజీ సింగ్ తెలిపారు. మృతునికి ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు.

## మహిళ మెడలో నుంచి బంగారు చైన్ లాక్కెళ్లిన గుర్తు తెలియని దుండగుడు



**బేతంచెర్ల, ఏప్రిల్20, ప్రభాతవార్త:** పట్టణంలోని ధరణి టౌన్‌షిప్ నుండి బయటిపేటకు వస్తున్న మహిళ మెడలోని బంగారు చైన్‌ను పట్టపగలే గుర్తు తెలియని దుండగుడు లాక్కెళ్లిన సంఘటన బేతంచెర్లలో గురువారం చోటు చేసుకుంది. వివరాల మేరకు బయటిపేటలోని 1వ అంగన్‌వాడీ కేంద్రం నందు టీచర్‌గా పనిచేస్తున్న మధురవాణి మిషన్ వాత్సల్య పథకం దరఖాస్తులను పరిశీలించుకోవడానికై ధరణిలోని 1వ సచివాలయానికి వెళ్లి మధ్యాహ్నం 1గంట సమయంలో తిరిగి వస్తుండగా ద్విచక్ర వాహనం పై వస్తున్న దుండగుడు దాడిచేసి మెడలోని బంగారు చైన్‌ను లాక్కెళ్లినట్లు బాధితురాలు వాపోయింది. దుండగుడు దాడి చేయడంతో షుగర్, బీపీ కారణంగా స్పృహ తప్పి పడిపోయానని కొంత దూరంలో ఉన్న మెకానిక్ యువకులు వచ్చి తనను లేపారని బాధితురాలు తెలిపారు. ఈ మేరకు పోలీసులకు సమాచారం ఇచ్చానని ఆమె తెలిపారు. బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదుచేశామని ఎస్ఐ శివశంకర్ నాయక్ తెలిపారు.

## హస్తకళలకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తాం- చైర్‌పర్సన్



**నందికొట్కూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో హస్తకళలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి లేపాక్షి ఎంపోరియంలో మార్కెటింగ్ జరిగేలా చూస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పోరేషన్ (లేపాక్షి) చైర్‌పర్సన్ బడిగించల విజయయలక్ష్మి తెలిపారు. గురువారం జిల్లా పర్యటనలో బాగంగా పట్టణంలోని సుబ్బారావుపేటలో మల్లికార్జున అనే హస్తకళాకారుని ఇంటిని సంధర్శించి ఆయన వెదురు బొంగులతో తయారు చేసిన ఫ్లూట్ (పిల్లన గ్రోవులను) పరిశీలించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బ్యాంక్‌ద్వారా ఎంఎస్ఎంఇ ఋణాలు ఇప్పించాలని, మాస్టర్ ట్రైనర్‌గా శిక్షణా కార్యక్రమాలలో అవకాశాలు కల్పించాలని ఆయన కోరారు. దీంతో చైర్‌పర్సన్ స్పందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొని పోయి అన్ని సమస్యలను పరిష్కారిస్తామని హస్తకళలకు అన్ని విధాల సహారిస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూలు లేపాక్షి ఎంపోరియం మేనేజర్ తిమ్మయ్య, సిబ్బంది కిషోర్ పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వృద్దుడు మృతి



**కల్లుదేవకుంట(మంత్రాలయం), ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** నియోజకవ ర్గకేంద్రమైన మంత్రాలయం పోలీస్ స్టేషన్ పరిధిలోని కల్లుదేవకుంట గ్రామ సమీపంలో ఓ గుర్తు తెలియని వాహనం ఢీకొని వృద్దుడు మృతి చెందినట్లు మంత్రాలయం ఎస్ఐ వేణుగోపాల్‌రాజు గురువారం విలేకరులకు తెలిపారు. వివరాల మేరకుగ్రామానికి చెందిన చాకలి చిన్న రాముడు(63) అనే వ్యక్తి మతిస్థిమితం లేకుండా ఉండేవాడన్నారు. అయితే రాత్రి సమయంలో జాతీయ రహదారిపై వృద్దుడురావడంతో మతిస్థిమితం లేని కారణంగా రోడ్డుపై వెళుతుండగా ఓ గర్తు తెలియని వాహనం ఢీకొన్నట్లు పేర్కొన్నారు. ఈ సంఘటనలో వృద్దుడు అక్కడికక్కడే మృతి చెందినట్లు చెప్పారు. సమాచారం తెలుసుకొని తమ సిబ్బందితో సంఘటనా స్థలానికి వెళ్ళి వివరాలు సేకరించినట్లు వెల్లడించారు. కుమారుడు వెంకటేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ స్పష్టం చేశారు.

## దత్తాత్రేయస్వామివారికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు, ఏప్రిల్20, ప్రభాతవార్త :** లోక కలా ్యణంకోసం దేవస్థానం గురువారంనాడు ఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద నెలకోని ఉన్న శ్రీదత్తాత్రేయస్వామివారికి విశేషపూజలను నిర్వహించడం జరిగింది. కాగా దేవస్థానసేవగా(సర్కారిసేవగా)ఈ కైంకర్యం జరిపించబడింది. ఈ పూజా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహగణపతిపూజను జరిపించబడింది. ఆ తరువాత దత్తాత్రేయసా ్వమివారికి పంచామృతాభిషేకం, విశేష పూజలు నిర్వహించబడ్డాయి. లోకోద్ధరణకోసమై బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు ఒకే ్వరూపములో దత్తాత్రేయునీగా అవతరించారు. అందుకే త్రిమూర్తి స ్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్దుడు. కాగా శ్రీశైలక్షేత్రానికి దత్తాత్రేయుల వారికి ఎంతో దగ్గర సంబందం ఉంది. ఆలయ ప్రాంగణంలోని త్రిఫల వృక్షం క్రింద దత్తాత్రేయలవారు తపస్సు చేశారని ప్రతీతి. అందుకే ఈ వృక్షానికి దత్తాత్రేయ వృక్షమని పేరు. కాగా దత్తాత్రేయ స్వామివారు కలియుగంలో గోదావరితీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు. వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది.

## పదవతరగతి స్పాట్ రెమ్యూనరేషన్ పెంపు

– జీఓనం.37 గురువారం జారీ



**నంద్యాల విద్య, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** పదవ తరగతి జవాబు పత్రాల దిద్దుడు కార్యక్రమంలో పనిచేసే సిబ్బందికి అందరికి కూడ రేట్లు పెంచుతూ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ గురువారం జీఓనం.37 జారీచేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎం అనురాధ తెలిపారు. ఈమేరకు పేపర్ షట్టింగ్ చేసేవారికి గతంలో రూ.880 నుంచి రూ.1320లకు, ట్రాన్స్‌లెటర్, మాడరేటర్ ప్రతిపేపర్‌కు రూ.770 నుంచి రూ.1155లు, చీఫ్ సూపరింటెండెంట్‌కు, డిపార్టుమెంటల్ ఆఫీసర్, అడిషనల్‌డిపార్టుమెంటల్ అధికారికి రోజుకు రూ.44 నుంచి రూ.66లకు పెంచారు. ఇన్విజిలెటర్స్‌కు క్లర్కులకు రూ.22 నుంచి రూ.33లకు పెంచారు. అటెండర్‌లకు రూ.13.20 పైసల నుంచి రూ.20 లకు పెంచారు. వాటర్‌మెన్‌నుకు రూ.11 నుంచి 17లకు సిట్టింగ్ స్క్వాడ్‌కు రూ.44 నుంచి 66ల వరకు, కంటిన్‌జేన్సి ఖర్చుల కొరకు రూ.8 నుంచి 10లకు, మెడికల్‌సిబ్బంది, ఎఎన్ఎంలకు రూ.22 నుంచి 33లకు, జిల్లా అబ్జర్వర్‌లకు రూ.200 నుంచి రూ.300లకు పెంచారు. క్యాంపు అఫీసర్‌కు రూ.385 నుంచి 578లకు, డిప్యూటి క్యాంపు అఫీసర్ స్ట్రాంగ్‌రూం, అడ్మిస్ట్రేషన్ అధికారులకు రూ.330 నుంచి 495లకు, అసిస్టెంటు క్యాంపు అఫీసర్‌కు రూ.286 నుంచి 429లకు, చీఫ్ ఎగ్జామినర్‌కు 264 నుంచి 396 రూపాయల వరకు, స్పెషల్ అసిస్టెంట్‌కు రూ.137.50 పైసల నుంచి రూ.300 వరకు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈఉత్తర్వులు ఈఏడాది నుంచి అమలుచేయాలని అధికారులకు ప్రవీణ్ ప్రకాష్ అదేశాలు జారీచేశారు.

## పదవ తరగతి ప్రశ్నపత్రాల దిద్దుడులో ఎలాంటి పొరపాట్లు జరగకూడదు : ఎమ్మెల్సీ



**నంద్యాల విద్య, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** ఉమ్మడి కర్నూలు జిల్లాలోని పదవ తరగతి ప్రశ ్న పత్రాల దిద్దుడు కార్యక్రమంలో ఎలాంటి పొరపాట్లు జరగకూడదని పాల్గొన్న ఉపాధ్యాయులకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎంవి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. గురవారం పట్టణంలోని మాంటిస్సోరి స్కూల్‌లో జరుగుతున్న పేపర్ల దిద్దే కార్యక్రమాన్ని పరిశీలించారు. జిల్లాలో 26వ తేది వరకు ప్రశ్నపత్రాలు దిద్దే కార్యక్రమం పూర్తి అవుతుందన్నారు. ఎగ్జామినర్లుగా 833 మంది చీఫ్ ఎగ్జామినర్లగా 267 మంది విధులు నిర్వహిస్తున్నారన్నారు. జిల్లాకు 2,38,375 ప్రశ్నపత్రాలు వచ్చాయన్నారు. ఒకొక్కక్క సబ్జెక్టుకు 22 వేలు జవాబు పత్రాలు వచ్చాయన్నారు. పరిశీలించిన ఎమ్మెల్సీ అక్కడున్న ఉపాధ్యాయులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం సమస్యలను పరిష్కరించేదుకు కృషిచేస్తుందని ఆ సెంటర్‌లో ఏర్పాటు చేసిన వసతులపై సంతృప్తి వ్యక్తం చేసి డిఇఒ రంగారెడ్డిని అభినందించారు.


## జిల్లా పోలీస్ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయాన్ని ఏఎస్పీ అకస్మిక తనిఖీ



**నంద్యాల క్రైం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి అదేశాల మేరకు జిల్లా పోలీస్ అడ్మిని స్ట్రేషన్ కార్యాలయాన్ని డిపిఓ కార్యాలయంను ఎఎస్పీ అడ్మిన్ రమణ అకస్మిక తనిఖీ చేశారు. అనంతరం సిబ్బందితో మాట్లాడి అఫీసుకు సంబంధించిన రికార్డులు సరిగా ఉన్నాయా లేదా అని తెలుసుకున్నారు. ఒక్కొక్క విభాగానికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అఫీసు సిబ్బంది ఏ సమయానికి వస్తున్నారు. హాజరు రిజిష్టరును తనిఖీచేశారు. ఇన్‌వర్డ్ అవుట్‌వర్డు రిజిస్టర్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు. తుపాకులకు సంబంధించి రికార్డులు సరిగా ఉంచుకోవాలన్నారు. సిబ్బందియొక్క రికార్డులను తనిఖీచేసి పెండింగ్ బిల్లులను త్వరగా క్లియర్ చేయాలని అదేశించారు. కార్యాలయంలో పెండింగ్‌లో ఫైల్స్ ఉంచకుండా చూసుకోవాలన్నారు. పోలీస్‌సీనియార్టికి సంబంధించిన రికార్డులు, ప్రమోషన్‌కు సంబంధించిన ఫైల్స్ ఎలాంటి అవకతవకలకు పాల ్పడకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రమోషన్లు వచ్చేలా రికార్డులు ఉంచుకోవాలన్నారు. సెలవు రిజిస్టర్‌ను రికార్డులు సరిగా ఉంచుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లాపోలీస్ అసిస్టెంటు అడ్మిస్టేషన్ అఫీసర్ నిజాముద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు రహదారి సుగమనం..

:-రూ. 10లక్షలతో సీసీరోడ్ నిర్మాణానికి భూమిపూజ..



**నేలకోసిగి(కోసిగి), ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** కోసిగి మండల పరిధిలోని నేలకోసిగి గ్రామంలో ఉంటున్న ప్రాథమిక పాఠశాలకు రహదారి లేకపోవడంతో పాఠశాలకు వెళ్లే విద్యార్థులు పలు ఇబ్బందులు పడేవారు..అంతేకాక ఈ కాలనీలో నివాసముంటున ్న గ్రామస్థులు సైతం వర్షకాలంలో నడవడానికి అవస్థలు పడేవారు.. ఈ విషయాన్ని గ్రామ సర్పంచ్ పశువుల హనుమంతమ్మ ఆమె కుమారుడు పశువుల లక్ష్మన్న మండల ఇంచార్జీ మురళీమోహన్‌రెడ్డి ద్వారా ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.. దీంతో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి ఆ ప్రాంతాన్ని సందర్శించి గడప గడప నిధుల కింద రూ.10 లక్షలు మంజూరు చేయించారు..దీంతో గురువారం మురళీమోహన్‌రెడ్డి గ్రామంలో పాఠశాల రహదారికి సీసీ రోడ్డు నిర్మాణానికి సంబందించి సర్పంచ్ పశువుల హనుమంతమ్మ అధ్యక్షతన భూమి పూజను నిర్వహించారు..ఈ కార్యక్రమానికి ఎంపీపీ లవకుశ ఈరన్న, సింగల్‌విండో అధ్యక్షులు మఠం మహాంతేష్‌స్వామి, జగదీష్‌స్వామి, నాడిగేని నాగరాజులతో కలసి మురళీమోహన్‌రెడ్డి భూమిపూజను నిర్వహించారు. .గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి లక్ష్యంతో మండల అభివృద్ధికి కృషి చేస్తున్నాడన్నారు.. ఈ కార్యక్రమంలో పిఆర్ ఇంజనీరు యుగందర్‌రెడ్డి, జంపాపురం బసిరెడ్డి, వందగల్లు కాల్వ లక్ష్మయ్య, గానుగ వీరస్వామి, నేలకోసిగి వీరేష్, తదితరులు పాల్గొన్నారు..